

APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 05-11-2025 సంపుటి : 1 సంచిక : 62 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



## రంగారెడ్డి జిల్లాలో...
# రోడ్డు ప్రమాదం..!!

ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

దిల్లీ: తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు

2

## అప్పలరాజు మాస్టారూ.. మీ కళాత్మక బోధనా శైలి
# చూడముచ్చటగా ఉంది

సిబ్బంది సహకారంతో ల్యాబ్‌ను ఆకర్షణీయంగా, విజ్ఞానవంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది
సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్‌ను ఆర్టిస్టిక్‌గా రూపొందించిన తీరు అభినందనీయం
ల్యాబ్‌కు సంబంధించిన వీడియోను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ షేర్ చేశారు

2లో



# మాటలకందని... మహా 'విషాదం'..!!






## చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం..!!
## గుండెకన్నీరయ్యే విషాదం..!!

- వాళ్లు ఎప్పటికీ రారని బిడ్డల అరణ్య రోదన..
- చేవెళ్ల బస్సు ఘటనపై కేసు నమోదు..
- ఆ మృతదేహాలకు ఆల్కహాల్ పరీక్షలు
- చెవేళ్ల దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టిస్తోంది..
- ఎవరి నిర్లక్ష్యానికో 19 మంది నిండు ప్రాణాలు బలైపోయాయి
- కుటుంబాలకు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి
- తాండూరు నుంచి హైదరాబాద్ బయల్దేరిన బస్సు.
- బస్సులో సుమారు 70మంది ప్రయాణికులు
- బస్ ప్రమాద మృతుల వివరాలను వెల్లడించిన అధికారులు..
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటన..

2లో

చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం.. గుండెకన్నీరయ్యే విషాదం.. చూడ్డానికి.. చెప్పడానికి వీలేనంత విచలిత దృశ్యాలు.. బిడ్డలను కోల్పోయి కన్నవాళ్లు.. అమ్మానాన్న ఇక లేరని.. వాళ్లు ఎప్పటికీ రారని బిడ్డల అరణ్య రోదన.. ఇలా చెవేళ్ల దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టిస్తోంది.. ఎవరి నిర్లక్ష్యానికో 19 మంది నిండు ప్రాణాలు బలైపోయాయి.. కుటుంబాలకు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. చేవెళ్ల-మీర్జాగూడ బస్సు-టిప్పర్ ప్రమాద



చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం.. గుండెకన్నీరయ్యే విషాదం.. చూడ్డానికి.. చెప్పడానికి వీలేనంత విచలిత దృశ్యాలు.. బిడ్డలను కోల్పోయి కన్నవాళు ... అమ్మానాన్న ఇక లేరని.. వాళ్లు ఎప్పటికీ రారని బిడ్డల అరణ్య రోదన.. ఇలా చెవేళ్ల దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టిస్తోంది.. ఎవరి నిర్లక్ష్యానికో 19 మంది నిండు ప్రాణాలు బలైపోయాయి.. కుటుంబాలకు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి.

## భారత్ టెక్ పవర్‌హౌస్‌గా ఎదిగేందుకు...
# ప్రైవేటు పెట్టుబడులు..!!

భారత్ అత్యంత క్లిష్టమైన, అధిక ప్రభావం చూపే పరిశోధన అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతిస్తోంది

- భారత్ టెక్ పవర్‌హౌస్‌గా ఎదగడానికి ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం..
- న్యూదిల్లీలోని భారత్ మండపంలో రూ.లక్ష కోట్ల పరిశోధనాభివృద్ధి ఫండ్‌ను ప్రారంభించిన మోదీ
- దేశంలో ఆధునిక ఆవిష్కరణలను మరింత పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోంది
- గతంతో పోలిస్తే ప్రస్తుతం భారతదేశ పరిశోధన, అభివృద్ధి వ్యయం రెట్టింపు చేశాం...
- ఈ చర్యలు భవిష్యత్ ఆవిష్కరణలపై తమ నిబద్ధతను తెలియజేస్తున్నాయి...
- అంతరిక్ష పరిశోధనల్లోనూ భారత్ పురోగతి సాధిస్తోంది
- ఈ రంగంలో అందిస్తున్న సేవలకుగానూ ఇస్రో శాస్త్రవేత్తలను కొనియాడారు..: ప్రధాని మోదీ

భారత్ అత్యంత క్లిష్టమైన, అధిక ప్రభావం చూపే పరిశోధన అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం మరింత అభివృద్ధి చెందడానికి, భారత్ టెక్ పవర్‌హౌస్‌గా ఎదగడానికి ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. న్యూదిల్లీలోని భారత్ మండపంలో రూ.లక్ష కోట్ల పరిశోధనాభివృద్ధి ఫండ్‌ను ప్రారంభించిన అనంతరం మోదీ ప్రసంగించారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణలను మరింత పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తు తం భారతదేశ పరిశోధన, అభివృద్ధి వ్యయం రెట్టింపు చేశామన్నారు. ఈ చర్యలు భవి ష్యత్ ఆవిష్కరణలపై తమ నిబద్ధతను తెలి యజేస్తున్నాయన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన, ఆవిష్కరణలను పెంచడానికి, కొత్త అవకాశాలు సృష్టించడానికి ప్రభుత్వం అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించిందని ప్రధాని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లోనూ భారత్ పురోగతి సాధిస్తోందన్నారు. ఈ రంగంలో అందిస్తున్న సేవలకుగానూ ఇస్రో శాస్త్రవేత్తలను కొనియాడారు. దేశంలో ఆవిష్కరణలు సమగ్రంగా మారినప్పుడు, సాంకేతికత పరివర్తన చెందినప్పుడు గొప్ప విజయాలకు పునాది పడుతుందని మోదీ అన్నారు. ప్రైవేటు రంగాన్ని పరిశోధనల వైపు ప్రోత్సహించేందుకు ప్రస్తుతం రూ.లక్ష కోట్ల పరిశోధనాభివృద్ధి ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



న్యూఢిల్లీలోని భారత్ మండ పంలో రూ.లక్ష కోట్ల పరిశోధనాభివృద్ధి ఫండ్‌ను ప్రారంభించిన అనంతరం మోదీ ప్రసంగించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్
# పూర్తి చేసి తీరుతాం..!!

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది
- ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరం
- టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారింది..
- పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదు..
- తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది
- కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు
- ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు
- రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది
- ప్రాజెక్టు పూర్తయితే..కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే పట్టించుకోలేదు
- కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారు
- తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మన్నేవారిపల్లె: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983 లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం

..2వ పేజీలో



# మాటలకందని మహా..'విషాదం'..!!

**(మొదటిపేజి తరువాయి)** మృతులకు పోస్ట్‌మార్టమ్ పూర్తయింది. 19 మంది మృతదేహాలను వారి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. చేవెళ్ల బస్సు-టిప్పర్ ప్రమాదంపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. కండక్టర్ రాధా, మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు చేవెళ్ల పీఎస్‌లో FIR నమోదైంది.. టిప్పర్ డ్రైవర్ ఆకాష్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. 106(1) BNS సెక్షన్ కింద FIR నమోదైంది. ఇదిలాఉంటే.. చేవెళ్ల బస్సు ప్రమాదంపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

**టిప్పర్ డ్రైవర్ అన్న ఏమన్నాడంటే..** కాగా.. టిప్పర్, బస్సు డ్రైవర్ల మృతదేహాలకు ఆల్కహాల్ పరీక్షలు నిర్వహించారు. ఆకాష్‌కి మద్యం తాగే అలవాటు లేదని అతని అన్న పేర్కొన్నాడు.. పదేళ్లుగా డ్రైవింగ్ ఫీల్డ్‌లో ఉన్నాడని.. సంగారెడ్డిలో ఉంటూ పనిచేస్తున్నాడని..ఆకాష్ అన్న తెలిపాడు..

**చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు...** చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. టిప్పర్, క్రషర్, కన్‌స్ట్రక్షన్ ఓనర్లను పోలీసులు విచారించనున్నారు. టిప్పర్ క్లీనర్‌ను కూడా దర్యాప్తు బృందం ప్రశ్నించనుంది. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ ఓనర్ లక్ష్మణ్‌నాయక్ ప్రస్తుతం వికారాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్నాడు.. ప్రమాదం జరిగిన సమయంలో టిప్పర్‌లో డ్రైవర్ ఆకాష్‌తోపాటే యజమాని లక్ష్మణ్‌నాయక్ ఉన్నాడు.. పటాన్‌చెరు క్రషర్ మిల్లు నుంచి వికారాబాద్‌కు కంకర తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్‌ది ఆకాష్‌ది మహారాష్ట్ర కాగా.. టిప్పర్ ఓనర్‌ది మహబూబ్‌నగర్.. అని పోలీసులు తెలిపారు.

**తాండూరు నుంచి హైదరాబాద్ బయల్దేరిన బస్సు.. 70 మంది ప్రయాణికులు..** చేవెళ్ల బస్ ప్రమాదంలో ఇప్పటివరకూ 19మంది ప్రయాణికులు మరణించగా.. మరో ముగ్గురి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారికంగా వెల్లడించారు అధికారులు. తెల్లవారుజామున 4గంటల 40నిమిషాలకు తాండూరు నుంచి హైదరాబాద్ బయల్దేరిన %ు-003



సర్వీస్ నెంబర్ బస్సులో సుమారు 70మంది ప్రయాణికులు





ఉన్నారు. ఉదయం 6గంటల 15నిమిషాలకు చేవెళ్ల ఇంద్రారెడ్డినగర్ దగ్గరకు రాగానే ఈ ప్రమాదం జరిగింది. స్పాట్‌లోనే 17మంది మరణించగా.. మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మరో 20 మందికి గాయాలయ్యాయి. వారికి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇక, ప్రమాదానికి కారణమైన టిప్పర్ నెంబర్‌ను TG 06 T 3879గా వెల్లడించారు పోలీసులు. అతివేగంతో బస్సును కంకర టిప్పర్ ఢీకొట్టడం.. కంకర మీద పడటంతో.. ప్రయాణికులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు.

**బస్ ప్రమాద మృతుల వివరాలను వెల్లడించిన అధికారులు..** ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ దస్తగిరిబాబా.. టిప్పర్ డ్రైవర్ ఆకాష్ మరణించారు. మరణించిన మిగతా ప్రయాణికులను దాస్యం నాగమణి, తారాబాయి, తబుస్సం జహాన్, గుర్రాల అఖిల, పానుగుల కల్పన, నల్లగండ్ల హన్మంతు, గోగుల గుణమ్మ, షేక్ కలద్ హుస్సేన్, తలియా బేగమ్, నందిని, సాయిప్రియ, తనూష, ముస్కాన్, దస్తగిరి, ఆకాశ్ కామ్లే, కూడుగుంట బండప్పగా గుర్తించారు. ఇందులో తారిబాయ్‌ది గంగారం తండా కాగా.. పానుగుల కల్పనది హైదరాబాద్ బోరబండ.. గోగుల గుణమ్మది కూడా బోరబండ.. షేక్ హుస్సేన్, తనూషా, తబస్సుమ్ జహాన్, తాలియా బేగం, సాయి ప్రియ, నందిని.. వీళ్లంతా తాండూరు వాసులు. నాగమణిది కర్నాటక భానూర్ కాగా.. మల్లగండ్ల హనుమంతుది దౌల్తాబాద్.. గుర్రాల అఖితది యాలాల్‌గా గుర్తించారు.

**మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటన..** మృతుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం తరపున 5లక్షలు, ఆర్టీసీ 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. కేంద్రం నుంచి 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కొనసాగుతుందన్నారు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతుందన్నారు. నివేదికం గా ఆధారంగా చట్ట ప్రకారంచర్యలు తీసుకుంటామన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి తీరుతాం..!!

**(మొదటిపేజి తరువాయి)** చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. "ప్రాజెక్టు మంజూరు చేసి నప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అ వాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### అప్పలరాజు మాస్టారూ.. మీ కళాత్మక బోధనా శైలి

## చూడముచ్చటగా ఉంది

**సిబ్బంది సహకారంతో ల్యాబ్‌ను ఆకర్షణీయంగా, విజ్ఞానవంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది**

**సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్‌ను ఆర్టిస్టిక్‌గా రూపొందించిన తీరు అభినందనీయం**

**ల్యాబ్‌కు సంబంధించిన వీడియోను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ షేర్ చేశారు**

**అమరావతి:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు బల్లెడ అప్పలరాజును మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఆయన కళాత్మక బోధనా శైలి చూడముచ్చటగా ఉందని



కొనియాడారు. ఈ మేరకు మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "బల్లెడ అప్పలరాజు మాస్టారు.. మీ కళాత్మక బోధనా శైలి చూడముచ్చటగా ఉంది. పాతపట్నంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో బోటనీ సబ్జెక్టు బోధిస్తూనే సహ ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో ల్యాబ్‌ను ఆకర్షణీయంగా, విజ్ఞానవంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది. సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్‌ను ఆర్టిస్టిక్‌గా రూపొందించి, నిర్వహిస్తున్న తీరు అభినందనీయం" అని లోకేశ్ పేర్కొన్నారు. ల్యాబ్‌కు సంబంధించిన వీడియోను ఈ సందర్భంగా మంత్రి షేర్ చేశారు.

### ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న

## హిందుజా గ్రూప్

**లండన్:** యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ



నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ప్లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందుజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది. అంతకుముందు లండన్‌లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా గుర్తింపు పొందిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్డ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థను ఆహ్వానించారు. అమరావతి, విశాఖలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం అన్నారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు వివరించారు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలను, ఈ రంగంలో ఏపీ నిర్దేశించుకున్న లక్ష్యాలను వారికి వివరించారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ..

## 19 మంది దుర్మరణం

**చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో



ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు.

**బస్సులో 72 మంది ప్రయాణికులు!..** టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

**15 మంది ప్రయాణికులను రక్షించిన పోలీసులు...** ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

## కే ఎస్ ఎస్ సభ్యులతో సమావేశమైన పట్టణ అధ్యక్షులు ఫిరోజ్

**కనిగిరి : ప్రజలకు చేరువ**



పార్టీ కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని కేఎస్ఎస్ సభ్యులకు పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ కోరారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 19వ వార్డు కేఎస్ఎస్ సభ్యుల తోటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ కే ఎస్ ఎస్ సభ్యులు వార్డులలో పర్యటించి ఏదైనా సమస్యలు ఉంటే తెలియపరిస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని వారు అన్నారు. అంతేకాకుండా పార్టీ కోసం ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని ఆయన కె ఎస్ ఎస్ సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఎస్ ఇంచార్జ్ షేక్ షరీఫ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఐ వి నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు బరాయ్ ఇమ్మాం , , 19 వ వార్డు ఇంచార్జ్ షేక్ అహ్మద్ , వార్డు కే ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి.

**– జనసేన మండల శాఖ అధ్యక్షుడు జీవీ మూర్తి.**

**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సంసిద్ధం కావాలని జనసేన మండల శాఖ అధ్యక్షులు జీవీ మూర్తి కోరారు.చీడికాడ మండల పార్టీ కార్యాలయంలో, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడికాడ మండలంలో జనసేన పార్టీ బలంగా ఉన్న గ్రామాల్లో, జనసేనకు కేటాయించే స్థానాల్లో తప్పనిసరిగా పోటీ చేయాలని నిర్ణయించారు.అలాగే పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించడానికి లక్ష్యంగా కృషి చేయాలని, చీడికాడ మండలం నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విజయం తో గిఫ్ట్ ఇవ్వాలని మండల పార్టీ నిర్ణయం తీసుకుంది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.వి. మూర్తి,మజ్జి కృష్ణ, సూరిబాబు, గణేష్, శివ, కొండలరావు, విజయ్, రాజు, అచ్చం నాయుడు, రాము, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుకూరు సింగరాయకొండకు బస్ సర్వీస్ ప్రారంభం

**– డిఎం రాపూరి శ్రీనివాసులు**

**కందుకూరు ప్రజలకు చేరువ ప్రతినిధి**




కందుకూరు సింగరాయకొండకు బస్సు సర్వీసును బుధవారం ప్రారంభిస్తున్నట్లు ఆర్టీసీ డిఎం రాపూరి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కందుకూరు ప్రముఖులకు, కందుకూరు ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల ప్రకారం కందుకూరు నుండి సింగరాయకొండకు గతంలో ఉన్న నైట్ సర్వీస్ బస్ బుధవారం పునరుద్ధరిస్తున్నామని ఆర్టిసి డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు తెలిపారు. ఈ బస్ రాత్రి 9 గంటల నుండి సింగరాయకొండ కందుకూరుకు, సింగరాయకొండలో నిలిచే రైల్వే సమయాలలో కందుకూరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా షేక్ గాయాజ్ బాషా

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా షేక్ గయాజ్ బాషాను ఎన్నిక చేసినట్టు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంతో అనుభవం ఉండి తెలుగుదేశం పార్టీ పుట్టుక నుంచి అనేక మంచి కార్యక్రమాలు చేసి గుర్తింపు తెచ్చుకున్నటువంటి గయాజ్ సేవలు పార్టీకి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో షేక్ గయాజ్ బాష మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం తెలుగుదేశం పార్టీ విధివిధానాల్ని తప్పనిసరిగా ప్రజలకు తీసుకువెళ్తామని అదేవిధంగా కనిగిరి నియోజకవర్గంలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అనేక మంచి కార్యక్రమాలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారని ఇంకా మంచి కార్యక్రమాలు చేయడానికి ఆయన వెంట ఉండి పనిచేస్తానన్నారు.

## బిఎస్ఎన్ఎల్ వ్యాపార సముదాయమును కాలి చేయించడం అన్యాయం

**కందుకూరు : ప్రజలకి చేరువ**

పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ ను అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కనీసం నోటీసులు కూడా అందించకుండా వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టే విధంగా కాలి చేయించడం అన్యాయపరమైన విషయమని వ్యాపారస్తులు ఖండించారు. బిఎస్ఎన్ఎల్ సబ్ లీజు తీసుకుని వేలాది రూపాయలు ఖర్చు చేసి కాంప్లెక్స్ ను నిర్మించుకోవడం జరిగిందనివారు

# మేము మనుషులమే మమ్ములను గుర్తించండి మహా ప్రభో!

**విమాడుగుల ప్రజలకి చేరువ ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా వి మాడుగుల,శంకరం పంచాయతీలోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన తాడి వలస.గోప్పూరు.రాయి పాలెం. రాజం పేట.వెలగలపాడు. కోత్తవలస.మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస మామిడిపాలెం.గెడ్డల పై బ్రిడ్జిలను.నిర్మించి మమ్ములను మనుషులుగా గుర్తించి రోడ్లు సౌకర్యం కల్పించండి! మహాప్రభో అంటు గిరిజనులు వేడుకున్నారు మూడు గెడ్డలపై బ్రిడ్జిలను నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు మొంథా తుపాను వల్ల మొత్తం రహదార్లు పూర్తిగా కోట్టుకు పోయాయని గెడ్డలు తగ్గక పోవడంతో తాడు సహాయం తో ప్రాణాలు అరి చేయతులో పెట్టుకుని గెడ్డలు దాటు తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మంగళవారం పేర్కొన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,30 తోమ్మిది కోట్ల ముప్పైలక్షల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు,నమ్మ బలికి కోంత మేరకు పనులు చేసిన ఎన్నికల అయ్యి సంవత్సంన్నర అయిన కనీసం పట్టించు కో లెదన్నారు ఈ ప్రభుత్వం.వచ్చిన తరువాత మరల పాత పనులను రద్దు చేసి . ఉపాధి హామీ, నాబార్డు నిదులతో కోత్తగా 11 కోట్లు రూపాయలతో.ఇస్టు మేట్ వేసి కూటమి ప్రభుత్వనికి ప్రతి పాదనులు పంపించి నట్లు అధికారులు చేబు తున్నారని తెలిపారు కోండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఉడిందని గత ప్రభుత్వాన్ని,కాదని కూటమి ప్రభుత్వం కు ఓటు వేస్తే గిరిజన ప్రజలు సమస్యలు గాలికి వదిలే సారని తెలిపారు వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్బిని స్త్రీలును బాలింతలను డోలిలు కట్టి మోసుకు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు చిన్న పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసు పత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,గోట్టివాడ నుండి కోత్త వలస వెలగల పాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయి



పాలెం రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజన ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు ఎక్కడ పది ఇల్లులు ఉంటే గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామ్న ఉప ముఖ్యమంత్రి పవన్.కల్యాణ్ వాగ్దానం నెర వేర లెదన్నారు గత సంవత్సరం,కోత్త వలస గెడ్డ దాట లెక 108 గెడ్డ దాట లేక అక్కడి అక్కడె గిరిజన యువకుడు చని పోయారని తెలిపారు తాడి వలస గెడ్డ దాటలేక గర్బిని స్త్రీగెడ్డ లోనె ప్రశ వించిందని తెలిపారు,వర్ష కాలం వస్తే గెడ్డలు దాట లెక రోడ్లు సౌకర్యాలు లేక 108 104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు 79 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా, తాతలు మారినా గిరిజనులు బ్రతుకులు మారడం లెదన్నారు, అడవిలో జంతువులకు,ఉన్న విలువవైన,గిరిజనులకు,లేదన్నారు,వెంట నే ఈ గ్రామాలకు రోడ్లు బ్రిడ్జిలు సౌకర్యం కల్పించాలని గిరిజనులను మనషులగా చూడాలని వెంకన్న డిమాండ్ చేసారు

# కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పోలీసు నిబంధనలు పాటించాలి

**ఆలయాల వద్ద తొక్కిస్తులాట జరగకుండా కమిటీ సభ్యులు క్యూలైన్లను ఏర్పాటు చేసి, జాగ్రత్తలు తీసుకోవాలి**




**కనిగిరి సీఐ ఖాజావ**

కార్తీక మాసం పవిత్రత నేపథ్యంలో ఈనెల 5 న జరిగే కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి . హర్షవర్ధన్ రాజు మరియు కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశాల మేరకు భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయాలు, నదులు, చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కనిగిరి సీఐ ఖాజావలి తెలిపారు. ముఖ్యంగా పుణ్యస్నానాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. అధిక రద్దీ ఉన్న ఆలయాల్లో ఆలయ కమిటీల నిర్వాహకులు క్యూ లైన్లలో తోపులాటలు జరగకుండా ఓపికతో, ప్రశాంతంగా దర్శనం/ పుణ్య స్థానాలు వంటివి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ముఖ్యంగా దీపాలు వెలిగించే సమయంలో ఇతర వస్తువులు లేదా వ్యక్తులకు అంటుకోకుండా అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా కనిగిరి సర్కిల్ పరిధిలో తుఫాన్ ప్రభావం వల్ల వాగులు, చెరువులు కు అధికంగా నీరు వచ్చి చేరిందన్నారు. నదులు, వాగులు, చెరువుల వద్ద పుణ్యస్నానాలు చేసేటప్పుడు లోతైన ప్రాంతాలకు వెళ్ళరాదన్నారు. కార్తీక పౌర్ణమితో పాటు రానున్న మరో రెండు కార్తీక సోమవారాలు ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# పొన్నలూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పొన్నలూరు ప్రజలకు చేరువ ప్రతినిధి**

రబీ సీజన్లో రైతులు వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాము సూచించారు.పొన్నలూరు మండలంలోనీ ముప్పాళ్ళ, సింగరబొట్ల పాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో మళ్ళీ రైతులకు సూచనలు సలహాలు తెలియజేసేందుకు ప్రతి మంగళ బుధవారాలలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు హాజరు వుతారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ లో రైతులకు శనగ విత్తనాలు 25శాతం రాయితీతో క్వింటాల్ రూ.5850.00 (రైతు కట్టవలసినది)చొప్పున కే ఏ కే 2 మరియు జేజి 11 అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పేర్లు నమోదు చేసి, నగదు చెల్లించినచో మీ గ్రామాలలో పంపిణీ చేస్తామని






తెలియజేసారు. అలాగే రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు, అలాగే డి ఏ పి అన్ని రకాలు ఒకటేనని , అన్నింటిలో నత్రజని, భాస్వరం ఒకే మోతాదులో ఉంటాయి అని రైతులు అపోహ చెందవద్దని తెలిపారు. ముప్పాళ్ళ గ్రామంలో వేసిన వరి పంట సాగును పరిశీలించి ఆకు చుట్టు పురుగు ఆశించింది దీని నివారణకు ఒక ఎకరానికి క్లోరోపైరిఫోస్ 500 మి.లీ లేదా అసెఫేట్ 300 గ్రాములు లేదా కార్టప్ హైడ్రోక్లోరిడ్ 400 గ్రాములు 200 లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవచునని తెలిపారు. ముప్పాళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మన్నం రమణయ్య మాట్లాడుతూ ముప్పాళ్ళ పరిధిలోని అన్ని గ్రామాలకు రాబోయే రోజుల్లో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నామని తెలియజేసారు. పై కార్యక్రమంలో ముప్పాళ్ళ గ్రామ వ్యవసాయ సహాయకులు వి. రాకేష్ కుమార్ రెడ్డి మరియు పశు వైద్య సహాయకులు షేక్. ఖాదర్ వలి, సింగరబొట్ల పాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు కె.చంద్రిక రెండు గ్రామాల పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

# రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమం: ఏవో వెంకటేష్




**మద్రిపూడి : ప్రజలకి చేరువ**

గుండ్లసముద్రం గ్రామం లో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు 25 శాతం రాయితీపై శనగ (JG-11) విత్తనాలను ప్రభుత్వం వారు అందజేస్తున్నట్లు తెలిపారు. శనగ (JG-11) విత్తనాలు క్వింటాల్ పూర్తి ధర 7,800 కాగా, సబ్సిడీ క్వింటాల్ కి 1950 రూపాయలు, రైతు వాటా 5850 రూపాయలు చెల్లించాలని తెలియజేశారు. కావున శనగ వేయబోవు రైతులందరూ ముందస్తుగా రైతు సేవా కేంద్రాల వద్ద గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి విత్తనాల కొరకు ఆర్డర్ పెట్టుకోవాలని తెలియజేశారు. అనంతరం క్షేత్ర పర్యటన చేసి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలపై ప్రభుత్వ తీరుకు అడ్డుకట్ట వేస్తాం

**– సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాస్**

**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

కూటమి ప్రభుత్వం తీరుకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని చోడవరం షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు అన్నారు. చీడికాడ మండలంలోని కోణం పంచాయతీ శివారు గుడివాడ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ కురచ జయమ్మ, చీడికాడ గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా సి డి సి చైర్మన్ హాజరై ప్రజల నుంచి సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలు,మధ్య తరగతి విద్యార్థినీ, విద్యార్థుల కోసం జగనన్న ప్రభుత్వం లో 17 మెడికల్ కళాశాలు,ఆస్పత్రులకు శ్రీకారం చుడితే ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరించేందుకు నిర్ణయించడం దుర్మార్గమన్నారు.వైద్యాన్ని ప్రైవేటుకు అప్పగిస్తే పేద రోగులకు ఉచిత వైద్యం ఎలా అందుతుందని ప్రశ్నించారు.కూటమి సర్కార్ తక్షణం పీపీపీ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కూటమి నాయకులకు లబ్ది చేకూరెందుకు చేస్తున్న ప్రభుత్వ



ప్రయత్నాలను అడ్డుకుంటామన్నారు.కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం లో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సుక్క అప్పలనాయుడు, ధర్మశెట్టి కొండబాబు,సోము నాయుడు, అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు, వివిధ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వరహాపురం విద్యార్థులు



**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వరహాపురం విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఇటీవల విశాఖపట్నంలో జరిగాయి ఈ పోటీల్లో వరహాపురం హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 17 విభాగంలో. అథ్లాటిక్స్ 3వేల మీటర్లులో జి వసంత రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది అలాగే 2వేల మీటర్లు లో డి వసంత రెండవ స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీకిరాష్ట్ర పోటీలుకు ఎంపికైంది అండర్ 14 అట్లాంటిక్స్ పోటీలులో 600, 400 మీటర్ల లో కె జ్యోతి విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది డి డి లోవర్ధన్ 1500 మీటర్లులో జిల్లాలో రెండవ స్థానం సాధించి రాష్ట్ర పోటీలు ఎంపికయ్యారు రాష్ట్ర ప్రజలకు ఎంపికైన విద్యార్థి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి వరహమూర్తి డ్రిల్ మాస్టర్ సింహాచలం హై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మిస్కా అప్పారావు అభినందనలు తెలిపారు.

# ఘనంగా వైసిపి నేత అనురాధ జన్మదిన వేడుకలు.



**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

వైసిపి ఉత్తరాంధ్ర మహిళా సమన్వయకర్త, మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లి అనురాధ జన్మదిన వేడుకలను అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. చీడికాడ వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చోడవరం (సి డి సి) చైర్మన్ సుంకర శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేస్తూ పార్టీ అభివృద్ధితో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ కేతనం ఎగురవేసేలా కృషి చేయాలన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి వివరించి విజయవంతం చేసేలా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వ పాలనలో ఉన్నట్లే ప్రజలు భావిస్తున్నారని ఆ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని పార్టీ బలోపేతం తో పాటు స్థానిక సంస్థలన్నీ కైవసం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, వైసిపి యూత్ అధ్యక్షుడు సోమినాయుడు, ఎంపీపీ కురచా జయమ్మ, ఈర్లి చైతన్య, మందారపు రమణబాబు, కరగాన శివకుమార్, పరవాడ రామారావు, పరవాడ అప్పారావు, శిరసాల మహేష్, ధర్మిశెట్టి కొండబాబు, చుక్క అప్పలనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం







- వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**
కూటమి ప్రభుత్వం తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ దద్దాల నారాయణ యాదవ్ హెచ్చరించారు. కనిగిరి మండలం వంగపాడు పంచాయతీ ఎగువపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు పోలాక సిద్ధారెడ్డి అధ్యక్షతన మంగళవారం రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రజల నుంచి సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన పేదలు,మధ్య తరగతి విద్యార్థినీ, విద్యార్థుల కోసం జగనన్న ప్రభుత్వం లో 17 మెడికల్ కళాశాలు,ఆస్పత్రులకు శ్రీకారం చుడితే ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరించేందుకు నిర్ణయించడం దుర్మార్గమన్నారు.వైద్యాన్ని ప్రైవేటుకు అప్పగిస్తే పేద రోగులకు ఉచిత వైద్యం ఎలా అందుతుందని ప్రశ్నించారు.కూటమి సర్కార్ తక్షణం పీపీపీ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కూటమి నాయకులకు లబ్ధి చేకూరెందుకు చేస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకుంటామన్నారు.కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం లో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.అనంతరం వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఉడుముల మధుసూదన్ రెడ్డి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి ని పార్టీ నాయకులను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముందుగా పోలేరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మడతల కస్తూరి రెడ్డి,పోలాక సిద్ధారెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం, మన్నేపల్లి పేతురు,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి,రావులపల్లి తిరుపతయ్య,నరాల వెంకటరెడ్డి,పాశం కొండయ్య,పోలాక రమణారెడ్డి, మార్తాల వెంకటేశ్వర రెడ్డి, ద్వారశిల శేశిరెడ్డి,పోలాక శ్రీకాంత్ రెడ్డి,కుమ్మరికుంట రవి,పోలాక వెంకటనారాయణ రెడ్డి, తిరుపతిరెడ్డి,పాతకుంట కాశిరెడ్డి,ఉడుముల మధుసూదన్ రెడ్డి,పోలాక రామసుబ్బారెడ్డి,పాతకుంట నరసింహారెడ్డి,నెలకుర్తి వెంకటనారాయణ,మిట్ట రమేష్ రెడ్డి,యానాది గురవయ్య,పోలాక సుబ్బారెడ్డి, చవిడిబోయిన నారాయణ యాదవ్, పాతకుంట కొండారెడ్డి, నరాల కృష్ణారెడ్డి,నరాల చిన్న సుబ్బారెడ్డి, పోలక చెంచురెడ్డి,మాలపాటి అంకిరెడ్డి, పాతకుంట సుశీల, పోలక వరలక్ష్మి,పాతకుంట వెంకటేశ్వర్లు, పాతకుంట వెంకటరెడ్డి, నరాల లక్ష్మి, చెన్నుబోయిన ప్రసాద్,మితికాల తిరుపతయ్య,మితికాల శ్రీనివాసులు,మితికాల వీరయ్య,దుద్దెల కోటిరెడ్డి, మితికాల నరసింహులు,మల్లు వెంకటనారాయణ పాల్గొన్నారు.

# దళితులకు వైద్య విద్య ను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు.



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి.కామరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దళితులంటే చులకన భావంతో చూస్తుందని వారికి రాజ్యాంగం కల్పించిన ఉచిత విద్య వైద్యాన్ని ప్రైవేటు పరం చేసి పేదలను వైద్య విద్యకు దూరం చేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు. పేదలను దళితులను చదువులకు దూరం చేయుట ద్వారా ఎస్సీలను సామాజికంగా అనుచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల ఆరోగ్యం సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారు. ఆయన తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో తీసుకువచ్చి పేదలకు కార్పొరేట్ ఉచిత వైద్యాన్ని అందుబాటులో తీసుకురాటానికి చేస్తే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. వైద్య విద్యను ప్రైవేటుపరం చేయొద్దని ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నియోజకవర్గంలో సంతకాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటీకరణ ఆపి వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు.కార్యక్రమానికి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఇంచార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సేకరిస్తున్న సంతకాలను గవర్నర్కు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ముప్పవరపు కిషోర్, గేరా మనోహర్, యరమాల నాగభూషణం, పల్నాటి చెన్నయ్య,నన్నం పోతురాజు, పులి రమేష్, వెలిచెర్ల ధనకోటి, వెలిచెర్ల చంద్రశేఖర్, బిల్లా రమణయ్య,ఉచ్చులూరి రవీంద్ర, బద్దిపూడి జయరావు, తాటిపర్తి రమేష్,చనమాల కోటేశ్వరరావు, యారమాల రాజా, గౌడపేరు ఆనందరావు, ఇర్మియ, ప్రసన్న కుమార్, దేవరకొండ ఆదిలక్ష్మి, తుళ్లూరి ఆదిలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకండి

- అధికారులకు సమన్వయంతో పనిచేయాలి
- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి




**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**
ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పకుండా అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులకు సూచించారు.కనిగిరి నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించగలిగే అర్జీలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే, చేయలేని అర్జీల విషయంలో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. మన ప్రాంతం క్షామపీడిత ప్రాంతం. వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు వృథా కాకుండా ఉండేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి. చెరువులపై సమగ్ర నివేదిక రూపొందించి, ఎక్కడా లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ %౦% బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యా శాఖ, హౌసింగ్, విద్యుత్, ఆర్టీసీ, ఎంపీడీవోలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యాపారాలపై దాడులు

- ప్లాస్టిక్ నిరోధానికి ప్రత్యేక చర్యలు
- విక్రయించిన వాడిన చర్యలు మునిసిపల్ కమీషనర్

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కనిగిరి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా కఠిన చర్యలు తప్పవు అని మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం పురపాలక సంఘం పరిధిలోని కూరగాయల దుకాణాలు, బేకరీలు, నిత్యావసర దుకాణాలు తదితర వ్యాపార కేంద్రాల్లో ప్లాస్టిక్ కవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అధికారులు 20 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని రూ.10,000 జరిమానా వసూలు చేశారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అమ్మిన, నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి, దుకాణాలను సీజ్ చేస్తామమన్నారు. ఎన్ని సార్లు చెప్పినా కొంతమంది పద్ధతి మార్చుకోవట్లేదని, ఈ సారి ప్లాస్టిక్ కవర్లు దొరికితే షాపు సీజ్ చేసి మూసేస్తామని కమిషనర్ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ సానిటరీ సెక్రటరీలు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పార్టీ కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలి ఒక్కరు




**పెద్ద చెర్లోపల్లి : ప్రజలకి చేరువ**
శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు లక్ష్మక్క పల్లి గ్రామపంచాయతీలోనీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోటపాటి రామారావు పిలుపుమేరకు గ్రామ మాజీ సర్పంచ్ కోటపాటి మాల్యాద్రి అధ్యక్షతన కే ఎస్ ఎస్ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 60 ఓట్లకు ఒకరిని సమర్థవంతమైన వారిని నియమించుకోవాల్సిందిగా కోరడమైనది. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం నిరంతరం కష్టపడి రాబోయే పంచాయతీ ఎన్నికలలో పార్టీ బలోపేతం చేసి గెలిపించుకోవాలని ఆయన కేసు సభ్యులను కోరడం జరిగింది. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని అధిష్టానం గుర్తుపెట్టుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ లు పులి ప్రతాపరెడ్డి,ఎనుగంటి నాగేంద్రబాబు, పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి కోమటికుంట్ల, వీరయ్య, చింతగొంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మడతల వెంకటకృష్ణారెడ్డి, మూలే వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్ర గొర్ల మాలకొండయ్య బద్దిపూడి ఎబినేజర్, కరణం పెద్ద చెన్నయ్య, మాలకొండయ్య, లక్ష్మీ నరసయ్య, గంగయ్య,ఎర్ర గొర్ల కొండలరావు బాలి బోయిన మల్లికార్జున, మాదాల మహేశ్వరరావు, ఎర్ర గొర్ల రమేష్ కోటపాటి పేరయ్య, అత్యాల రామయ్య, యాకోబు మండల కోశాధికారి అద్దంకి సీతయ్య పోలిచర్ల బాబు దత్తు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంధం నుండి కాపాడండి రోగాలనుండి రక్షించండి



**రావికమతం ప్రజలకి చేరువ ప్రతినిధి**
అనకాపల్లి జిల్లా రావికమతం మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ వద్ద చెత్తని తొలిగించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు, కెవిపిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిహెచ్ సూరిబాబు డిమాండ్ చేశారు. గత నెల 24 న గుడివాడ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 334లో రావికమతం తాసిల్దార్. మండల అభివృద్ధి అధికారి ప్రజా ప్రతినిధులు స్థలాన్ని పరిశీల చేశారు. నేటికీ 11 రోజులవుతున్న. నేటికీ అంబేద్కర్ కాలనీ వద్దన్న చెత్త నేటికీ తొలగించలేదు. తక్షణమే చెత్త తొలగించకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద. దళిత సంఘాలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాలు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.తుఫాన్ కారణంగా చెత్త కుళ్ళిపోయి దుర్వాసన రావడంతో కాలనీలోని దళితులు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా అన్యాయనన్నారు. తక్షణమే చెత్త తొలగించాలి డిమాండ్ చేశారు.